www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 30 ఆగస్టు 2025 5 కాకినాడ

కొనసాగిన డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు ఆదర్శ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న డిఎస్‌సి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన శుక్రవారం కొనసాగింది. తొలిరోజు 980 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయగా, మిగిలిన వారితో పాటు దాదాపు 500 మందికి సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియను శుక్రవారం రాత్రి వరకు చేపట్టారు. ఈ ప్రక్రియను స్కూల్ ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, జిల్లా పరిశీలకులు రామలింగం పరిశీలించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిఇఒ రమేష్, ఆర్‌జెడి నాగమణి, విద్యాశాఖ, రెవెన్యూ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

ఉపాధికి విపత్తుల గండం

-వేట సాగక మత్స్యకారుల అవస్థలు
-అల్ప పీడనాలు, తుపాన్లతో ఆటంకం
-ఆర్థిక ఇబ్బందులతో సతమతం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జిల్లాలో మత్స్యకారుల పరిస్థితి ముందు నుయ్యి, వెనక గొయ్యి అన్న చందాన తయారయింది. ఓ పక్క విపత్తుల వేళ వేటకు వెళ్లడానికి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు భారీగా ఖర్చులు పెట్టుకుని వేటకు వెళ్లినా మత్స్య సంపద అరకొరగానే లభ్యమవుతుంది. దీంతో గంగ పుత్రులు కుటుంబాలను పోషించుకునేందుకు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

జిల్లాలో 5 తీర ప్రాంత మండలాలుండగా 58 మత్స్యకార గ్రామాలున్నాయి. దాదాపు 2 లక్షల మంది ఫిషర్ మేన్స్ ఉన్నారు. సముద్ర వేట ద్వారా 36 వేల మంది ఉపాధి పొందుతున్నారు. 467 మేకనైజ్డ్ బోట్లు, 3,779 మోటారు బోట్లు, 399 సంప్రదాయ బోట్లు ఉన్నాయి. చేపల వేట ద్వారా దాదాపు మత్స్యకారులంతా జీవనోపాధిని పొందుతున్నారు. వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలు, తుపాన్లతో మత్స్యకార కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. సముద్రం అల్ల కల్లోలంగా మారుతూ ఉండడం వలన వేటకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. దీంతో వేటే ఆధారంగా జీవనం సాగిస్తున్న వీరంతా పస్తులతో అల్లాడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఇటీవల వరుసగా ఏర్పడిన అల్పపీడనాల వలన దాదాపు వారం నుంచి పది రోజులు పాటు వేట సాగలేదు. గత మూడు రోజులుగా వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికారులు సముద్రంలో చేపల వేటకు వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బోట్లన్నీ ఒడ్డుకే పరిమితం అవుతున్నాయి. కొందరు సాహసించి వేటకు వెళుతున్నా వాతావరణ పరిస్థితులు కారణంగా మత్స్య సంపద లభ్యం కావడం లేదు. మరోవైపు కోస్ట్ గార్డ్ అధికారులు సముద్రంలో గస్తీ కాస్తూ వెనక్కి పంపిస్తున్నారు. దీంతో డీజిల్ ఇతర ఖర్చులు వెచ్చించి వేటకు వెళుతున్న మత్స్యకారులకు అదనపు భారం తప్పడం లేదు. వేట విరామం వచ్చినప్పుడల్లా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రభుత్వం విపత్తుల వేళ ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నారు. అల్పపీడనం కారణంగా ప్రస్తుతం గత మూడు రోజులుగా వేటకు వెళ్లని పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల సైతం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉప్పాడ తీరంలో ఒడ్డుకు చేరి ఉన్న బోట్లు

అరకొరగానే లభ్యత

తీరం వెంబడి ఏర్పడిన వివిధ పరిశ్రమల కాలుష్యం వలన చేపల ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతుందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆశించిన స్థాయిలో మత్స్య సంపద లభ్యం అయినా గత కొన్నేళ్లుగా పరిస్థితులు మారిపోయాయని, అందుకు కారణం పరిశ్రమల వ్యర్థాలే కారణమని సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. కాకినాడ తీర ప్రాంతంలో వెలసిన అనేక పరిశ్రమలు నేరుగా పరిశ్రమ వ్యర్థాలను సముద్రంలోకి విడుదల చేస్తుండడంతో చేపలు ఉత్పత్తి తగ్గుతుందని మత్స్యకారులు చెబుతున్నారు. కెఎస్ఇజెడ్ పరిధిలో లైఫిజ్, అరబిందో ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారు. వాటి కార్యకపాల్లో భాగంగా వాటి నుంచి వచ్చే వ్యర్థాలను సముద్రంలోకి వదిలేందుకు యు. కొత్తపల్లి మండలంలో కోనపాపపేట, తొండంగి మండలం పెరుమల్లపురం మధ్యలో మూడు కిలోమీటర్ల పొడవున భారీ పైపు లైన్‌ను ఇప్పటికే ఏర్పాటు చేశారు. దీంతో మత్స్య సంపద తరుగుతోంది.

కొద్దిరోజులుగా వేటలేదు

సముద్రంలో వాతావరణ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని అధికారులు వేటకు వెళ్ళద్దని చెబుతున్నారు. మూడు రోజులుగా వేటలేదు. వేటకు వెళితేనే మాకు పూట గడుస్తుంది. ఇటీవల రెండు మూడుసార్లు వాతావరణ శాఖ హెచ్చరికలు ఇచ్చిన తరుణంలో సుమారు 10 రోజులపాటు సముద్రంలోకి వెళ్లలేదు.

-కొవ్వూరి దుర్గ,మత్స్యకారుడు, ఉప్పాడ

ప్రత్యామ్నాయం ఆలోచించాలి

విపత్తుల వేళ వేటకు వెళ్లొద్దని ప్రభుత్వం చెబుతోంది. అల్పపీడనాలు ఏర్పడినా, తుపానులు వచ్చినా నాలుగు నుంచి వారం రోజులపాటు వేట సాగడం లేదు. దీంతో ఆర్థిక కష్టాలు రెట్టింపు అవుతున్నాయి. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

-మడద చంద్రరావు, మత్స్యకారుడు, సూరాడపేట

కాలుష్యంతో ఇబ్బందులు

కొన్ని పరిశ్రమలు రసాయనాలను నేరుగా సముద్రంలోకి వదులుతుండడం వలన చేపల ఉత్పత్తి తగ్గిపోతుంది. గతంలో గణనీయంగా చేపలు వలకు చిక్కేవి. గత అయిదారేళ్ళుగా అనుకున్న స్థాయిలో దొరకడం లేదు. పారిశ్రామిక వ్యర్థాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి.

-ఆర్.చిట్టిబాబు, మత్స్యకారుడు, కాకినాడ

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

'మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి'

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం జిల్లాలో పర్యటించిన ఆమె స్థానిక స్మార్ట్ సిటీ సమావేశపు హాలులో మహిళల సంక్షేమం, భద్రత, హక్కులు అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. మహిళా కమిషన్ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. మహిళల భద్రత, రక్షణ కేవలం ప్రభుత్వం, పోలీసులు ఒక్కరిదే బాధ్యత కాదని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఈ బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఎన్ని వనరులు కల్పించినా, పోలీస్ విభాగం ద్వారా శక్తి యాప్, శక్తి టీమ్స్, మహిళా పోలీస్ స్టేషన్ వంటి ఎన్ని వ్యవస్థలు ఏర్పాటు చేసినా, మహిళలపై అక్కడక్కడా లైంగిక వేధింపులు, దాడులు ఇంకా జరుగుతునే ఉన్నాయని అన్నారు. అవగాహన లోపం వల్లే ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయని, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రతి చోటా, వేసవి సెలవుల్లోకిశోర వికాశం వంటి కార్యక్రమాల ద్వారా గుడ్ టచ్, బాడ్ టచ్, పోక్సో, పోస్ తదితర చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎన్‌జిఒ సంస్థలు మంచి విద్యా, మార్కుల సాధనతో పాటు, సమాజంలో భద్రంగా ఏలా ఉండాలనే అంశంపై ఆడపిల్లలు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర అర్థిక వ్యవస్థలో మహిళలు కీలక భూమిక వహించాలని, అందుకు ప్రతీ మహిళా వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, అందుకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

31న కౌలు రైతుల మండల మహాసభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 31వ తేదీన కౌలు రైతుల మండల మహాసభను నిర్వహిస్తున్నట్లు ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని పి.మల్లవరం పంచాయతీ గ్రాంట్ గ్రామంలో కౌలు రైతులను కలిసి మాట్లాడారు. మండలంలో 15 సంవత్సరాలుగా కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే విధానాలకు వ్యతిరేకంగా ఈ మహాసభలో చర్చిస్తామని అన్నారు. అనంతరం మండల నూతన కమిటీ ఎన్నిక జరుగుతుందన్నారు. ఈనెల 31వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు తాళ్ళరేవు పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రజాసంఘాల భవనంలో మహాసభ ప్రారంభం అవుతుందని, ఈ మహాసభకు కౌలు రైతులు, చిన్న, సన్నకారు రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి అర్జునరావు, సూరంపూడి సూరిబాబు, కె.కృష్ణ, పాదం ఏడుకొండలు, గంధం శ్రీను పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కౌలు రైతులు

స్త్రీ శక్తి పథకంతో ఆర్థిక చేయూత

ప్రజాశక్తి - శంఖవరం

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకంతో మహిళలకు ఆర్థిక చేయూత అందుతుందని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అన్నారు. శుక్రవారం ప్రత్తిపాడు నుంచి ఆర్‌టిసి బస్సులో అన్నవరం శివారు వరకూ మహిళలతో కలిసి ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. అయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో సూపర్ సిక్స్ హామీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు, శంఖవరం మండలాలకు చెందిన కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ సత్యప్రభ

అధికారులు, సిబ్బందిపై కౌన్సిలర్ల ఆగ్రహం

ప్రజాశక్తి - తుని

అధికారులు, సిబ్బంది పనితీరుపై ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ సర్వసభ్య సమావేశం ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పది అంశాల ఎజెండాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సమావేశంలో కమిషనర్ ఎ.వెంకటరావు, ఇతర అధికారులు, సిబ్బంది తీరుపై ఛైర్‌పర్సన్ తోపాటు, వైస్ ఛైర్మన్ ఆచంట సురేష్, ఇతర కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బయట వ్యక్తులకు ఉన్న విలువ కౌన్సిల్ సభ్యులకు లేకుండా పోతుందని అన్నారు. తాము చెప్పినా, ఆమోదించిన పనులు చేయకుండా ఇతరులు చెప్పిన పనులను ఎందుకు చేస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. పట్టణంలో పారిశుధ్యంతోపాటు, కుక్కల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. కార్యాలయంలో ఇద్దరు సిబ్బంది అవకతవకలకు పాల్పడి కేసులు నమోదైనా ఇప్పటివరకు వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని ఛైర్‌పర్సన్ నిలదీశారు. దీనిపై కమిషనర్ వెంకట్రావు వివరణ ఇస్తూ మున్సిపల్ నిధుల్లో అవకతవకలకు పాల్పడిన సునీత ఉద్యోగిపై చర్యలు ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడం జరిగిందని, సుల్తాన్ అనే ఉద్యోగి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తుని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తనను సంప్రదించకుండా ఫిర్యాదు ఇవ్వడంపై ఛైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చర్చించిన విషయాలన్నింటిపైన పది రోజుల్లో పూర్తిస్థాయిలో నివేదిక అందించాలని కమిషనర్‌ను ఛైర్‌పర్సన్ ఆదేశించారు.

అధికారులపై మండిపడుతున్న కౌన్సిలర్

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జిల్లాలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

కాకినాడ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ వివేకానంద పార్క్ మెయిన్ గేటు వద్ద జెవివి నాయకుడు సిహెచ్.సతీష్ అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. తొలుత గిడుగు రామమూర్తి చిత్రపటానికి యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కన్వీనర్ ఇబ్రహీం, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్.వర్మ మాట్లాడారు. ప్రజాసంఘాల నాయకులు కె.నాగజ్యోతి, జైరాం, సత్యం, సిహెచ్.వెంకటరమణ, మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, పలివెల వీరబాబు, రాణి, బి.సత్యప్రసాద్ పాల్గొన్నారు. అలాగే స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు మాట్లాడారు. తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించిన తెలుగు శాఖాధిపతి తేజేశ్వరరావును అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వార్తా పఠనం, వ్యాసరచన పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన తెలుగు శాఖ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్.సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ సి.సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ ఎన్.మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని, విద్యార్థులు పాల్గొన్నారు. **పెద్దాపురం** స్థానిక చిల్డ్రన్స్ క్లబ్, ఎసిటి సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ అధ్యక్షతన గిడుగు రామ్మూర్తి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బుద్ధా శ్రీనివాస్, కూనిరెడ్డి అరుణ, అంజలి, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు. **సామర్లకోట** స్థానిక అయోధ్య రామపురం పిఎంశ్రీ మున్సిపల్ హైస్కూల్లో హెచ్ఎం తోటకూర సాయిరామకృష్ణ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎంఇఒ వై.శివరామకృష్ణయ్య పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు ఎస్ఎంసి ఛైర్మన్ అక్కిన చక్రధర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం హాకీ క్రీడాకారిణి, స్కూల్ పీడీ సుధారాణి, తెలుగు భాష పండితులు జి.బేబీరాణి, పి.దుర్గాప్రసాద్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **జగ్గంపేట** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి వైస్ ప్రిన్సిపల్ బాలరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక హార్వెస్ట్ ది కాన్సెప్ట్ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్లు వి.సత్యానందరెడ్డి, పి.సత్యమోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ బి.అనిల్‌రవీంద్ర మాట్లాడారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, వ్యాస రచన, పద్యాల పోటీలు నిర్వహించి గెలుపొం దిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **కరప** మండలంలోని గురజనాపల్లి హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం హెచ్ఎం ఎ.సాయిమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు మాట్లాడారు. విద్యార్థులకు పద్య పోటీలు నిర్వహించారు. బహుమతులు అందించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు ఎ.సూర్యనారాయణ, కెఎస్‌వి.లక్ష్మిలను సత్కరించారు.

గిడుగుకు నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

ఆటో డ్రైవర్ల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్త్రీ శక్తి పథకంతో ఉపాధి కోల్పోయామంటూ ఆటో డ్రైవర్లు శుక్రవారం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గుర్రాల సెంటర్ నుంచి రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వరకూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఆర్‌డిఒ శ్రీరమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షులు గౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల తాము ఉపాధి లేక రోడ్డున పడ్డామన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురవుతుందన్నారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు నెలకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని, పెట్రోల్, డీజిల్‌పై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవాధ్యక్షులు గుర్రాల యాకోబు, జాలా కామరాజు, ఆటో యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సాగర్

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా స్థానిక జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్ నియమితులయ్యారు. ఈ మేరకు వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్‌లను సాగర్ శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, మండల ప్రధాన కార్యదర్శి బొంతు మోహన్ పాల్గొన్నారు.


పొన్నాడకు కృతజ్ఞత తెలుపుతున్న సాగర్

కార్టూ'నిజం'



ఈ వంతెనకు మోక్షం ఎప్పుడో..?

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ప్రభుత్వాలు మారిన మండలంలోని అప్పన్న పాలెం వంతెన నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. రెండు నియోజకవర్గాలను కలిపే ఈ వంతెన గతంలో పలు గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగ పడేది. ఏలేరు రిజర్వాయర్‌కు 2021 సంవత్సరంలో వచ్చిన వరదలకు వంతెన కృంగిపోయింది. దీంతో ప్రతిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం అప్పన్నపాలెం నుంచి జగ్గంపేట నియోజకవర్గంలోని ఇర్రిపాక, మర్రిపాక, మామిడాడ, నరేంద్రపట్నం, బావారం, కాండ్రేగుల గ్రామాలకు మధ్య సంబంధాలు తెగిపోయాయి. ఈ ప్రాంత విద్యార్థులు ఏలేశ్వరం పాఠశాలలకు కళాశాలకు రావాలంటే ఈ వంతెన ఆధారం. ప్రజలు వైద్యం, నిత్యవసరాలు, ఇతర అవసరాల నిమిత్తం అనునిత్యం ఏలేశ్వరంపై ఆధారపడేవారు. రైతన్నలు పండించిన వరి, అరటి, అపరాల పంటలు అమ్మకాలు, విత్తనాలు ఎరువులు కొనుగోళ్లు ఏలేశ్వరంలోనే జరిగేవి. ప్రస్తుతం ఈ వంతెనపై నుంచి కనీసం ఆటోలు కూడా రాకపోవడంతో దూర భారమైన విద్యార్థులు, రైతులు, ప్రజలు 12 కిలోమీటర్ల మేర ఆటోలపై ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ వంతెన నిర్మాణాలు చేపట్టాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధి కోసం రూ.4.10 కోట్ల మంజూరు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట, పెద్దాపురం మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ రూ.4.10 కోట్లు మంజూరు చేసినట్లు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ టిడిపి అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అధ్యక్షతన ప్రజల నుంచి వినతుల స్వీకరణ, పిఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన సదస్సు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీకి రూ.2 కోట్లు, పెద్దాపురం మున్సిపాలిటీకి రూ.2.10 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ నిధులతో పట్టణాల్లో పూర్తిస్థాయిలో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన స్వర్ణాంధ్ర సత్యాంధ్రా సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దాపురం నియోజవర్గం అభివృద్ధిని మెచ్చుకుని, తాను అడిగిన పనులకు సత్వరమే ఆమోదం తెలిపారని చెప్పారు. పిఎం సూర్యఘర్ పథకం వినియోగంలో వెనకబడి ఉన్నామని, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, కంటే జగదీష్ మోహన్, బొందల రామలక్ష్మి, అందుగుల జార్జ్ చక్రవర్తి, చుండ్రు బలరాం, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చినరాజప్ప

హెలికాప్టర్ రెక్కల ఫ్యాన్ల బహూకరణ

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం కొండపైకి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పెద్దాపురానికి చెందిన దాత, లలిత బ్రాండ్ రైస్ అధినేత మట్టే సత్యప్రసాద్ హెలికాప్టర్ రెక్కల ఫ్యాన్లు బహుకరించారు. ఇఒ సుబ్బారావు విజ్ఞప్తి మేరకు దాత సత్యప్రసాద్ రూ.5 లక్షలు విలువ చేసే 3 పెద్ద ఫ్యాన్లను శుక్రవారం అందజేశారు. ఈ ఫ్యాన్లలో రెండు కొండపైన స్వామివారి వార్షిక కల్యాణ వేదిక వద్ద, రోశయ్య మండపం వద్ద ఒక ఫ్యానును ఏర్పాటు చేసినట్లు ఎలక్ట్రికల్ డిఇ వి.సత్యనారాయణ తెలిపారు.


ఫ్యాన్లను బిగిస్తున్న ఎలక్ట్రికల్ సిబ్బంది

10 అడుగుల కొండచిలువ హతం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక విద్యుత్ కార్యాలయ ఆవరణలో ఉన్న కాలనీలోకి భారీ కొండ చిలువ రావడంతో జనం బెంబేలెత్తిపోయారు. వివరాల్లోకి వెళితే శుక్రవారం రాత్రి 10 అడుగుల కొండ చిలువ ఒక ఇంటి వద్ద బుట్టలో మూసి ఉన్న నాటు కోళ్లను మింగడం ప్రారంభించింది. దీంతో కోళ్ల పెద్దగా అరవడంతో జనం గుమి గూడేసరికి పొదల్లోకి దూరి తప్పించుకుంది. పొదల్లో నుంచి బయటికి వచ్చిన కొండ చిలువను గ్రామానికి చెందిన యువకులు హతమార్చారు.

యువకుల చేతిలో హతమైన కొండచిలువ

నేరాలు ఘోరాలు

గల్లంతైన వృద్ధుని మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

గోదావరిలో గల్లంతైన కేదార్లంక పంచాయతీ శివారు వీధి వారిలంకకు చెందిన పల్లి చిట్టియ్య (65) మృతదేహం శుక్రవారం లభ్యమైంది. తాతపూడి లంకకి వెళ్లి తిరిగి రాకపోవడంతో గోదావరి లో పడి గల్లంతై ఉండవచ్చని కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందంతో, రెవెన్యూ, పోలీసులు గురువారం గాలింపు చర్యలు చేపట్టిన విషయం విధితమే. దీంతో చిట్టియ్య మృతదేహాన్ని తొగరపు పాయ నదిలో గుర్తించి వెలికితీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కొత్తపేట ఏరియా ఆసు పత్రికి తరలించినట్లు, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అంగర ఎస్‌ఐ హరీష్ కుమార్, తెలిపారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-తాళ్లపూడి

మండల పరిధిలోని తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన సైదు సాయి (26) శుక్రవారం ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. సాయి గ్రామ శివారులోని వేప చెట్టుకు ఉరేసుకున్నట్టు తెలిపారు. సాయికి ఆరేళ్ల క్రితం వివాహం అయ్యిందని, భార్య మృతి చెందడం, కుటుంబ కలహాలతో మానసికంగా బాధ పడుతున్నట్టు తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు.

గడ్డి మందు తాగిన యువకుని మృతి

ప్రజాశక్తి - కరప

కరప గ్రామానికి చెందిన పేపకాయల నారాయణమూర్తి కుమారుడు పేపకాయల వాసు(29) గురువారం గడ్డి మందు తాగాడు. దీంతో అతనని కుటుంబ కుటుంభ సభ్యులు కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఈ మృతికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు..పేపకాయల నారాయణమూర్తి కుమారుడు వాసు కాకినాడలో ఒక జ్యూవలరీ షాపులో గత రెండేళ్లుగా సేల్స్‌మ్యాన్‌గా పని చేస్తున్నాడు. తనతో పాటు పని చేస్తున్న ఒక అమ్మాయిని ఏడాది కాలంగా ప్రేమిస్తున్నాడు. ఈనెల 27వ తేదీ రాత్రి ఈత రామకృష్ణ అనే వ్యక్తి వాసుకు ఫోన్ చేసి ప్రేమించిన అమ్మాయిని మర్చిపోమని హెచ్చరించాడు. లేకపోతే అంతుచూస్తానని బెదిరించాడు. దీంతో వాసు 28వ తేదీ ఉదయం గడ్డి మందును తాగేసాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆ యువకుడిని కుటుంబ సభ్యులు వెంటనే కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ అదేరోజు అర్ధరాత్రి ఆరోగ్యం విషమించి మృతి చెందాడు. తండ్రి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దాడి కేసులో నిందితునికి ఏడాది జైలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

వ్యక్తిపై దాడి కేసులో నిందితునికి రామచంద్రపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏడాది జైలు శిక్ష విధించారు. శుక్రవారం పోలీసులు తెలిపిన వివరాలు ఇవి..కె.గంగవరం మండలంలోని కుడుపూరు గ్రామంలో ఎదురెదురు ఇళ్లలో నివసిస్తున్న పోలిశెట్టి వెంకట రమణ, కనకాల వీరబాబు గత సంవత్సరం జూన్ 4న గొడవపడ్డారు. పోలిశెట్టి వెంకటరమణ తన కుమారుడు మనోహర్ బైక్ విషయమై కనకాల వీరబాబు వద్దకు వెళ్లి నిలదీయడంతో అక్కడ ఇరువురికి గొడవ జరిగింది. దీంతోకనకాల వీరబాబు పోలిశెట్టి వెంకటరమణపై కర్రతో దాడి చేసి గాయపరచాడు. ఈఘటనలో వెంకట రమణకు గాయాలయ్యాయి. దీనిపై వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్‌ఐ జానీ బాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టులో అభియోగపత్రం దాఖలు చేయగా శుక్రవారం కేసును విచారించిన రామచంద్రపురం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎన్.శారద ఈ కేసులో నిందితుడు వీరబాబుకు ఒక ఏడాది జైలు శిక్ష రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఎపిపి రామ తులసి కేసు వాదించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రజాశక్తి - పెద్దాపురం

మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక రకాలుగా ప్రోత్సాహకాలు అందజేస్తుందని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. శుక్రవారం స్థానిక లూథరన్ హైస్కూల్ ఆవరణలోని కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న 140 మంది మహిళలతో జరిగిన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చినరాజప్పను మహిళలు సత్కరించారు. ఈ సభలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ జి.నళిని, సెంటర్ ఇన్‌ఛార్జ్ దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

పిఎం సూర్యఘర్ పథకంపై అవగాహన

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక మెప్మా కార్యాలయంలో సిటీ మిషన్ మేనేజర్ సయ్యద్ హుస్సేన్ అధ్యక్షతన పిఎం సూర్యఘర్ పథకంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఇన్‌ఛార్జ్ ఎఇ నాగేశ్వరరావు మాట్లాడుతూ పిఎం సూర్యఘర్ పథకం కింద 3 కిలోవాట్ల వరకు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం నుంచి రూ.78 వేలు రాయితీ లభిస్తుందన్నారు. సోలార్ సిస్టమ్ అమర్చుకోవడం వలన విద్యుత్ బిల్లు పూర్తిగా ఆదా అవుతుందని వివరించారు. సొంత ఇల్లు కలిగి, ఇంటి మేడపై లేదా ఆవరణలో స్థలం ఉన్న వారు ఆర్‌పిల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు, ఆర్‌పిలు పాల్గొన్నారు.

యానాం వార్తలు

సభలో మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

ప్రజాశక్తి - యానాం

స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో నేషనల్ స్పోర్ట్స్ డేను స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా(శాయ్) శిక్షణా కేంద్రం ఇన్‌ఛార్జ్‌ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు. క్రీడలకు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ క్రీడలకు చేసిన సేవలను గుర్తు చేశారు. ముందుగా ధ్యాన్‌చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎఒ మునిస్వామి, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణప్రవీణ్, సిఐ అడలరసన్, రాజేష్, తేజ, విళ్ళ భద్ర, దత్తు పాల్గొన్నారు. అలాగే పభుత్వ ఐటిఐ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్, జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆనంద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షులు సత్యభాస్కర్

ఎరువుల వినియోగంపై శిక్షణ

ప్రజాశక్తి - యానాం

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎరువుల వినియోగంపై రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కమిటీ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాజేటి సత్యభాస్కర్ పాల్గొని మాట్లాడారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన కేంద్రం అధికారులు సహదేవరెడ్డి, గిరిజారాణి, నందకిషోర్ ఎరువులు వినియోగం, ఎలుకల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ డిడి శివసుబ్రహ్మణియన్, చిక్కాల జోగిరాజు, ఖాన్, విజయ్‌కుమార్, రైతులు తిరుకోటి నాగేశ్వరరావు, కోన వెంకట్రావు, గెడ్డం బైరవమ్మూర్తి, మల్లాడి శ్రీనివాస్, యర్రా జగన్నాధరావు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం, జగ్గంపేట, కరప

స్థానిక శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యత సాధించాలన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. సభానంతరం విద్యార్థులు నిర్వహించిన 5 కె రన్‌ను రాజా సూరిబాబురాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ ప్రశాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే జగ్గంపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం హుస్నేరాబేగం ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ అధ్వర్యంలో పలు క్రీడలను నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కరప మండలంలోని గురజానాపల్లి హైస్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎం ఎ.సాయిమోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు మాట్లాడారు. ఈ సందర్భంగా యోగా ఉపాధ్యాయులు బాబ్జీని ఘనంగా సత్కరించారు.

జగ్గంపేటలో బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి - పిఠాపురం

వర్తక, వ్యాపార, పారిశ్రామికవేత్తలకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రోత్సాహం ఇస్తుందని డిప్యూటీ జనరల్ మేనేజర్ వై.శ్యామలాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్‌లో పిఠాపురం సెంట్రల్ బ్యాంక్ శాఖ కస్టమర్స్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4,552 బ్రాంచ్‌లతో 33 వేల మంది సిబ్బందితో ఖాతాదారులకు సేవలందిస్తున్నామని అన్నారు. రీజినల్ మేనేజర్ ఎవి.రమణమూర్తి మాట్లాడుతూ ఎంఎస్‌ఎంఇ పథకం ద్వారా చిన్న తరహా వ్యాపారులకు రుణాలు ఇస్తున్నామని తెలిపారు. ఆర్థిక లావాదేవీలు, స్కీములు తదితర అంశాలపై పవర్ ప్రెజెంటేషన్‌లో ఖాతాదారులకు వివరించారు. నిబంధనల మేరకు గృహ, వ్యాపార, వర్తక, ఎడ్యుకేషన్, రుణాలతో పాటు డ్వాక్రా మహిళలకు, సన్న, చిన్న కారు రైతులకు రుణాలు ఇచ్చేందుకు బ్రాంచి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సాయిసుధా, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

అక్షరాంధ్రాను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పెద్దాపురం, కరప

ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని వాలంటీర్లు విజయవంతంగా నిర్వహించాలని వయోజన విద్య డిడి పసుపులేటి పోసయ్య కోరారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ డి.శ్రీలలిత అధ్యక్షతన వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని 23 గ్రామాలకు సంబంధించి 200 మంది వాలంటీర్లను ఎంపిక చేశారన్నారు. ఈ వాలంటీర్లు మండల పరిధిలోని 2 వేలమంది నిరక్షరాశ్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. గణాంక అధికారి వివిఎస్.ఆనందబాబు మాట్లాడుతూ ప్రతి వాలంటీరు తమకు కేటాయించిన నిరక్షరాశ్యులను నియమ నిబంధనల ప్రకారం అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ విఆర్‌కె.చౌదరి, ఎపిఒ డి.సుధీర్, మండల పరిషత్ కార్యాలయ ఎఒ ఎం.సత్యనారాయణమూర్తి, జెఇ సతీష్ పాల్గొన్నారు. అలాగే కరప మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అక్షరాంధ్రకు ఎంపిక చేసిన వాలంటీర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎం.అనుపమ మాట్లాడుతూ 100 శాతం అక్షరాస్యతను సాధించేందుకు 190 మంది విద్యా వాలంటీర్లను గుర్తించినట్లు తెలిపారు. అక్షరాస్యత సాధన కోసం నిర్లక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని వాలంటీర్లకు సూచించారు.

ఎరువుల షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - కరప

మండలంలోని పలు ఎరువుల షాపులపై విజిలెన్స్ అధికారులు శుక్రవారం తనిఖీలు చేపట్టారు. వెళంగి గ్రామంలో ఇళ్ళ సూర్యారావు సన్, కరపలో వెంకటేశ్వర ఏజెన్సీస్, గురజనాపల్లిలో గౌతమ్ ఏజెన్సీస్ దుకాణాలపై తనిఖీలు నిర్వహించారు. నిల్వలు, పిఒఎస్ మిషన్‌లో నిల్వలు, బిల్లు బుక్కుల, స్టాక్ రిజిస్టర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యూరియాను అతి జాగ్రత్తగా రైతులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో 124 బస్తాలు 15:15:15 డిఎపి 89, ఎస్‌ఎస్‌పి 6 బస్తాలను విక్రయాలు చేయరాదని షాపు యజమానులను ఆదేశించినట్లు వ్యవసాయ శాఖ ఎఒ సత్య తెలిపారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.132/2025 in A.S.No.1/2021

Between:
Kesavarapu Venkateswara Rao ...Petitioner/Appellant
and
Allu Veera Venkata Srinivasarao (died) and others ...Respondents/Respondents

To: Respondents:
R2: Allu Venkata Lakshmi, W/o. Veera Venkata Srinivasarao, Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R3: Allu V.V. Dharma Teja, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R4: Allu Satya Durga Prasad, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అప్పీలు పిటిషన్ I.A. No.132/2025లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **10-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.జవహర్ ఆలీ, అడ్వకేట్
డో.నెం.25-6-11, గంజాంవారి వీధి, కాకినాడ, సెల్: 9848307906

ADMISSION OPEN 2025-26
P.B. B.Sc (నర్సింగ్)
B.Sc (నర్సింగ్)
M.Sc (నర్సింగ్)
హరిత కాలేజ్ ఆఫ్ నర్సింగ్
యానాం రోడ్, చొల్లంగి
ఫోన్ నెంబర్స్: 98485 28954, 94418 11442

HARITHA SCHOOL OF NURSING
(Recognised by Indian Nursing Council) and AP Nursing Council)
2-112, Chollangi, Yanam Road,
KAKINADA - 533 461
East Godavari Dist., AP
ADMISSIONS ARE OPEN
For 3 years General Nursing and Midwifery Course
for the Academic Year 2025-26
91333 22092, 94418 11442

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No.23/2024 O.S.No.262/2018
Between:
1. చందా రవీంద్రనాథ్
2. మందా సుందరయ్య
...డి.హెచ్.ఆర్./వాదులు
V/s
మన్నే వెంకటరావు ...జె.డి.ఆర్./ప్రతివాది

టు:
మన్నే వెంకటరావు, తండ్రి: అచ్యుతరామయ్య, డి.నెం.3-147, రాజేశ్వరి కాన్వెంట్ దగ్గర, చాగల్లు, చాగల్లు మండలము, తూ.గో.జిల్లా, ప్రస్తుత చిరునామా: ప్లాటు నెం.301, 3వ అంతస్తు, కుసుమా ఎన్ క్లేవ్, ఆర్.ఆర్.టౌన్ షిప్, కొత్త డి.ఎస్.పి. ఆఫీసు దగ్గర, కొవ్వూరు-534350, తూ.గో.జిల్లా.

పై నెంబరు ఇ.పి. లో జె.డి.ఆర్.అయ్యి ఉన్నారు. దావాలో ప్రతివాది అయ్యి ఉన్నారు. జె.డి.ఆర్. అయిన మీకు ఎన్ని సార్లు ఆర్డరు 21 రూలు 64 టు 66 సేల్ నోటీసులు కోర్టు ద్వారా మరియు రిజిష్టర్డు పోస్టుద్వారా పంపించుచున్ననూ మీరు బుద్ధిపూర్వకముగా తీసుకొనకొండా avoid చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఉత్తర్వుల ప్రకారము సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా శ్రీ కోర్టువారు ఎదుట ది. **01-09-2025** వ తేదీన ఉదయం గం.10-30 ని॥లకు మీరు స్వయంగా గాని మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానించడమగునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
ఇట్లు
గంధం నరసింహారావు B.A, B.L.,
వి.(జి).బంగారు లక్ష్మి,
న్యాయవాదులు, కొవ్వూరు, తూ.గో.జిల్లా
సెల్: 94403 82780
స్థలం: కొవ్వూరు, తేది: 28-08-2025

IN THE COURT OF THE 3rd ADDITIONAL DISTRICT JUDGE, KAKINADA
I.A. No.131/2025 in A.S.No.1/2021

Between:
Kesavarapu Venkateswara Rao ...Petitioner/Appellant
and
Allu Veera Venkata Srinivasarao (died) and others ...Respondents/Respondents

To: Respondents:
R2: Allu Venkata Lakshmi, W/o. Veera Venkata Srinivasarao, Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R3: Allu V.V. Dharma Teja, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.
R4: Allu Satya Durga Prasad, S/o. Veera Venkata Srinivasarao, Employe Business, R/o. D.No.59-3-5, Jagannaickpur, Kakinada.

పై నెంబరు అప్పీలు పిటిషన్ I.A. No.131/2025లో 2 to 4 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను తీసుకొనక ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు మీ హాజరు నిమిత్తం **10-09-2025** సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
M.జవహర్ ఆలీ, అడ్వకేట్
డో.నెం.25-6-11, గంజాంవారి వీధి, కాకినాడ, సెల్: 9848307906

పాస్‌పోర్ట్ పోయినది

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు గ్రామానికి చెందిన ప్రత్తి జ్యోతి పాస్‌పోర్ట్ **నెం.W 8108929** తీసుకొని నిడదవోలు జిరాక్స్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయింది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

ప్రత్తి జ్యోతి
W/o.ప్రత్తి రావు, ఉదయ్ శాంతి అపార్ట్‌మెంట్ అప్పారావు హాస్పటల్ రోడ్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్ కోడ్. 534301,సెల్.9848778637

ఒరిజినల్ దస్తావేజు పోయినది

నా క్లయింటు శ్రీమతి **భాస్కర్ల రోహిణి నాగలక్ష్మి** భర్త సోమేశ్వరరావు, డో.నెం.61-3-7/4 సంజీవనగర్ రాజమండ్రి వారిచ్చిన సంజాయిషీ ప్రకారం తెలియజేయునది **ది.28-08-2025వ** తేదిన నాక్లయింటు సంజీవనగర్ తన ఇంటినుండి రాజమండ్రి దేవిచౌక్‌కు బైక్‌పై వెళ్ళుచుండగా నాక్లయంటు యొక్క ఒరిజినల్ దస్తావేజు **295/1998, ది.10-02-1998 SRO** కూసుమంచి,ఖమ్మం జిల్లాకు చెందిన 200 చదరపు గజములు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను. తెలియ పర్చిన వారికి తగిన పారితోషికము ఇవ్వబడును.

కె.వి.వి.ఎస్. ప్రసాద్
అడ్వకేట్, దానవాయిపేట
రాజమండ్రి, సెల్.9848111172

ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ పడిపోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, అవిడి గ్రామామం, గెడ్డంవారిపేట, చెందిన, చిత్రపు పోసు, తండ్రి.శ్రీనివాసరావు, ఇంటర్మీడియెట్ సర్టిఫికేట్ పోయినది. నేను **ది.22-08-2025** న అవిడి నుండి కొత్తపేట బస్సులో వెళుతుండగా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికేట్ లు కవరుతో మార్గం మధ్యలో పడిపోయినది. ఎంత వెతికిన దొరకలేదు.నా **హాల్ టికెట్ నెం.1903244560** ఎవరికైనా దొరికిన యెడల కింది అడ్రస్కు తెచ్చి ఇవ్వగలరు.

చిత్రపు పోసు
తండ్రి. శ్రీనివాసరావు డో.నెం:1-23, గెడ్డంవారిపేట, అవిడి గ్రామం, కొత్తపేట మండలం, పిన్: 533229
సెల్: 9949526069

మహారాజశ్రీ అమలాపురం సివిలు జడ్జి(సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.522/2024 , I.A.No.523/2024
I.A.No.524/2024 , I.P.No.10/2023

Between:-
జొన్నగంటి ముత్యాలరావు, 66స॥లు, S/o.ఆది నారాయణ మూర్తి, ఉప్పలగుప్తం, ఉప్పలగుప్తం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ...పిటిషనరు/పిటిషనరు
And
1. పేరిచర్ల సూర్యనారాయణరాజు(డైడ్) and others ...రెస్పాండెంట్లు
To.
R3:- పేరిచర్ల సత్యవతి, 57సం॥లు, W/o.(లేటు) సూర్యనారాయణరాజు, House Wife, D.No.13-120, గాదిరాజు మెరక, కేశనకుర్రుపాలెం, ఐ.పోలవరం మండలం, డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
R4:- పేరిచర్ల నితిన్ శ్రీరామ కృష్ణంరాజు, 26సం॥లు, S/o.(లేటు) సూర్యనారాయణరాజు,-do-
R5:- నేదునూరి బిందు, 48సం॥లు, W/o.(లేటు) వెంకటరాజు,House Wife,-do-
R6:- సయ్యపరాజు దీప్య, 45సం॥లు, W/o.వివేక్, House Wife,-do-

పై నెంబరు కేసులో పిటిషనరు దాఖలు చేసిన పిటిషన్లుపై నోటీసులు మీలో **R3,R4,R5,R6** రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ అమలు కానందున ఈ పబ్లికేషను ద్వారా తెలుపునది ఏమనగా వాయిదా రోజున అనగా **ది.04-09-2025** తేదీ ఉదయం **10.30గం॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పైన తెల్పిన కోర్టు వారి యెదుట హాజరై ఆక్షేపణలు వున్నచో తెల్పుకోవలెను. లేనిచో పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
నల్లా రవిప్రసాద్
అమలాపురం అడ్వకేట్,అమలాపురం
ది.28-08-2025 సెల్.986678976

ఆదిత్య విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్య యూనివర్సిటీ ఇఇఇ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు కేశవరంలోని సర్వారాయ షుగర్స్ లిమిటెడ్‌కు చెందిన సోలార్ పవర్ ప్లాంట్‌ను సందర్శించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా చేయడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ వి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.బాపయ్యనాయుడు, ఎస్. సంధ్యారాణి పర్యవేక్షణలో విద్యార్థులు పారిశ్రామిక సందర్శన చేశారు. కంపెనీ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం సూచనలు, సలహాలు ఇచ్చారు.

పారిశ్రామిక సందర్శనలో ఆదిత్య విద్యార్థులు

మహిళతో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ వాసుదేవరావు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - కరప

ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, తద్వారానే ఆరోగ్యం బాగుటుందని డిఎల్‌డిఒ వాసుదేవరావు అన్నారు. శుక్రవారం మండలంలోని పాతర్లగడ్డ పంచాయతీలో పారిశుధ్యంపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంటింటా సేకరిస్తున్న తడి, పొడి చెత్త విధానాన్ని పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పనితీరును సమీక్షించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ సలాది వెంకటశ్రీనివాసరావు, సర్పంచ్ నాగిరెడ్డి యేసుబాబు, పంచాయతీ కార్యదర్శి కిల్లి వరుణ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆదిత్యలో 2వ అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెంలోని ఆదిత్యలో ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ విభాగంలో ఇటీవలి జరుగుతున్న పరిణామాలపై 2వ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభం అయింది. ఈ కార్యకార్యక్రమంలో యూనివర్శిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎంబి.శ్రీనివాస్ వరంగల్ ఎన్ఐటి ఫిజిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ సౌరభ్ రాయ్, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, ప్రో-వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎ.రమేష్, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ జి.శ్రీదేవి, కన్వీనర్ డాక్టర్ సంజీవ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సదస్సులో కొలరాడో స్టేట్ యూనివర్శిటీకి చెందిన డాక్టర్ సుదీప్ పస్రిచా ముఖ్యోపన్యాసం చేశారు. సాంకేతిక భవిష్యత్తును రూపొందించడంలో భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ వ్యవస్థల మధ్య సినర్జీని వివరించారు.

సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్లో శుక్రవారం మండలంలోని కొండపల్లి జడ్‌పి హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ ఇన్‌ఛార్జ్ బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పార్వతీశం, హెచ్‌ఎం ఎవిఎస్.ఫణికుమార్ పాల్గొన్నారు.

నేడు అత్యవసర కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో ఇన్‌ఛార్జ్ ఛైర్‌పర్సన్ గోకిన సునేత్రాదేవి అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈ మేరకు 13 అంశాలతో కూడిన అజెండాను సభ్యులకు పంపించినట్లు మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య చెప్పారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

శ్రీ చైతన్య హాస్టల్లో రాగింగ్ పేరుతో దళిత విద్యార్థి పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు డిమాండ్ శుక్రవారం ఒక ప్రకటనలో చేశారు. రాజమహేంద్రవరం మోరంపూడి శ్రీ చైతన్య పాఠశాల మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి గుర్రం ప్రసాద్‌పై సహచర విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో తీవ్రంగా గాయపరిచిన ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటనను దాచిపెట్టిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

నిధుల దుర్వినియోగం సరికాదు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

నగర పంచాయతీలో జనరల్ ఫండ్ నిధులను దుర్వినియోగం చేయడం సరికాదని టిడిపి పట్టణ అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. శుక్రవారం నగర పంచాయతీ మేనేజర్ నవీన్‌చంద్రను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీ సాధారణ సమావేశంలో టేబుల్ అజెండాగా జనరల్ ఫండ్ నుంచి రూ.15 లక్షలు నిధులను విడుదల చేసేందుకు ఆమోదం తెలిపారన్నారు. అత్యవసర పరిస్థితుల్లోనే జనరల్ ఫండ్ నిధులు తీసుకోవాలని, వైసిపి పాలకవర్గం నిధులు దుర్వినియోగం చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

PUBLIC NOTICE

మా క్లయింట్ M/s. శ్రీ రామదాసు మోటార్ ట్రాన్స్‌పోర్ట్ లిమిటెడ్. కాకినాడ తరపున మేనేజింగ్ డైరెక్టరు వారి సంజాయిషీపై తెలియజేయునది. ఈ క్రింది ఉదహరించిన వాహన యజమానులకు మరియు వాహన రుణదాతలకు (Financiers) తెలియజేయడమైనది ఏమనగా, ఈ క్రింది పట్టికలో ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు (Financiers), వారి యొక్క వాహనములకు మరమ్మత్తులకు చార్జీలు మరియు పార్కింగ్ చార్జీలు చెల్లించకుండా మా క్లయింట్ వద్ద నుండి వాహనములను తీసుకొని వెళ్ళకుండా ఉన్నందున సదరు ఖర్చులను చెల్లించి వాహనములను తీసుకొని వెళ్ళమని మా క్లయింటు రిజిష్ట్రీ నోటీసు ద్వారా తెలియజేసినను ఇంతవరకు సదరు చార్జీలును చెల్లించకుండా వాహనములను డెలివరీ తీసుకొనియుండలేదు.

వివరములు

S. No.	Vehicle No.	Vehicle No.	Model	Chassis No.	Vehicle Entrusted Date	Vehicle Ready for Delivery	Repair Amount	No. of Days	Parking Amount	Total due amount	Workshop Location	Financier & City
1.	**K.Subrahmanyam,** S/o. Lakshmana Swamy, Door.no:11-3-92, Radhala Peta, Pithapuram, Kakinada District.	AP05TD2457	LPT1613	MAT373023E1N21005	17.08.2024	31.08.2024	47,614/-	370	1,85,000/-	2,32,614/-	SRMT Peddapuram	Self
2.	**M/s Ganesh Mani Kumar Earth Movers,** Rep. by Tekumudi Srinivas, D.No.1-4, Buttaipeta, Venturu Sivaru, Rayavaram Mandal Dr.B.R.Ambedkar Konaseema Dist.	AP39UX5599	PRIMA 3530	MAT14302R3A01233	31.03.2024 (Date of purchase of the Vehicle)	31.03.2024	Balance vehicle price and T.R. charges to be paid 5,13,120/-	509	2,54,500/-	7,67,620/-	SRMT Ramachandrapuram	M/s. Tata Motors Finance Ltd
3.	**K. Siva Ganesh Prasad,** S/o. Satyam, Yerramattipuram, Rayavaram Mandal, East Godavari District-533261	AP16TQ1158	PRIMA 3125	MAT743051J3E15907	04.05.2023	30.11.2023	3,45,383/-	841	4,20,500/-	7,65,883/-	SRMT Ramachandrapuram	M/s Hinduja Leyland Finance Ltd

కావున పైన ఉదహరించిన వాహన యజమానులు మరియు వాహన రుణదాతలు ఈ నోటీసు ప్రచురణ అయిన పదిరోజులలో సదరు మరమ్మత్తు చార్జీలు మరియు పార్కింగ్ జార్జీలు చెల్లించి సదరు వాహనములను తీసుకొని వెళ్ళవలసినదిగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. లేనియెడల సదరు వాహనములను తుక్కుక్రింద అనగా Scrap అమ్మివేసి మా క్లయింటుకి చెల్లించవలసిన ఖర్చుల నిమిత్తం జమ కట్టుకొందురనియు మరియు మిగులు సొమ్ముకు వాహన యజమానులపై దావా వేసి కోర్టు ద్వారా ఖర్చులతో రాబట్టుకొనబడునని ఈ నోటీసు మూలంగా తెలియజేయడమైనది.

కాకినాడ
ది.29-08-2025
M.A.S.SUBRAHMANYAM BABU, LL.M., ADVOCATE
Flat No.F4, S.N.Enclave, Opp. Zilla Parishad Function Hall, Seshasai Street, Ramaraopet, Kakinada - 533 004, Cell: 9701843544